ఎమ్మెల్యే నరేందర్‌కు బాలుడి విరాళం

ఖిలావరంగల్, అక్టోబర్ 20: వరంగల్ తూర్పు నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌కు ఎన్నికల ఖర్చు కోసం ఓ బాలుడు రూ.10 వేల నగదు అందజేశాడు. వరంగల్‌లోని శంభునిపేటకు చెందిన తెలంగాణ ఉద్యమకారుడు ఎండీ వహీద్ కుమారుడు ఎండీ అల్తాఫ్‌హుస్సేన్ నాలుగేండ్లుగా కుటుంబ సభ్యులు ఇచ్చిన డబ్బులను కిడ్డీ బ్యాంక్‌లో దాచుకున్నాడు. దానిని గురువారం రాత్రి శంభునిపేటలో నరేందర్‌కు విరాళంగా అందజేసి అందరిని ఆకట్టుకున్నాడు.

బీఆర్ఎస్ అభ్యర్థులకే ఆరెకటిక అండ

తలకొండపల్లి అక్టోబర్ 20: సీఎం కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు సబ్బండ వర్గాలకు అందుతున్నాయని ఆరెకటిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సురేందర్‌జీ అన్నారు. రంగారెడ్డి జిల్లా తలకొండపల్లిలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు శ్రీనివాస్‌యాదవ్‌తో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమం కోసం పని చేస్తున్న బీఆర్ఎస్‌కు ఆరెకటికలు మద్దతు తెలుపుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌కు మద్దతు అంగీకార పత్రాన్ని శ్రీనివాస్‌యాదవ్‌కు అందజేశారు.

కర్ణాటక నుంచి తరలిస్తున్న మూడు కోట్లు స్వాధీనం

హైదరాబాద్, అక్టోబర్ 20 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్‌లో భారీ మొత్తంలో నగదు పట్టుబడింది. కర్ణాటక నుంచి తరలిస్తుండగా ఏఎమ్మార్ సంస్థకు చెందిన మహేశ్‌రెడ్డి నుంచి రూ.మూడు కోట్ల నగదును టాస్క్‌ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ మొత్తాన్ని టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఐటీశాఖకు అప్పగించారు. ఏఎమ్మార్ సంస్థ కార్యాలయాలు, మహేశ్‌రెడ్డి నివాసాల్లో ఐటీ శాఖ అధికారులు తనిఖీలు చేపడుతున్నారు. మహేశ్‌రెడ్డి కర్ణాటకకు చెందిన కీలక నేతకు బినామీగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి..

హ్యాట్రిక్ కొట్టేది బీఆర్ఎస్సే

- కాంగ్రెస్, బీజేపీ కుట్రలు ఫలించవు
- మంత్రి హరీశ్‌రావు స్పష్టీకరణ
- బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు

శుక్రవారం హైదరాబాద్‌లో అల్లాదుర్గం మాజీ జడ్పీటీసీ దంపతులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు. చిత్రంలో అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్

అందోల్/హైదరాబాద్, అక్టోబరు 20 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్, బీజేపీలు ఎన్నికుట్రలు, కుతంత్రాలు చేసినా రాష్ట్రంలో హ్యాట్రిక్ కొట్టేది బీఆర్ఎస్ పార్టీనే అని రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి టీ హరీశ్‌రావు స్పష్టంచేశారు. హైదరాబాద్‌లోని మంత్రి నివాసంలో శుక్రవారం పలు పార్టీలకు చెందిన నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. మంత్రి హరీశ్ వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సబ్బండ వర్గాల సంక్షేమం గురించి ఆలోచించేది సీఎం కేసీఆర్ ఒక్కరేనని అన్నారు. అందుకే ప్రజలకు ఆయనపై అపారమైన ప్రేమ ఉన్నదన్నారు. బీజేపీ, కాంగ్రెస్ నాయకులు అసత్యాలు ప్రచారం చేస్తూ ప్రజలను గందరగోళంలోకి నెట్టే ప్రయత్నం చేస్తున్నారని, వారితో జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపుకోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

అల్లాదుర్గం మండల మాజీ జడ్పీటీసీ దంపతులు కంచరి మమత, బ్రహ్మంతోపాటు రేగోడ్, అల్లాదుర్గం మండలాల బీజేపీ, కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఉప్పల్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో, ఉప్పల్ సర్కిల్ మాజీ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ముశనం శ్రీనివాస్, మహిళా కాంగ్రెస్ తెలంగాణ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ ఏ కల్పనారెడ్డి తదితరులు బీఆర్ఎస్‌లో చేరారు. అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అధ్వర్యంలో, అంబర్‌పేట శంకరన్న బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ మఠం భిక్షపతి. అందోల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఫారూఖ్‌హుస్సేన్, డీసీసీబీ మాజీ వైస్ చైర్మన్ జైపాల్‌రెడ్డి, మెదక్ జిల్లా యువజన సంఘాల అధ్యక్షుడు సాయిలు, మండల అధ్యక్షుడు మహేశ్‌గౌడ్, బీసీ సంఘం అధ్యక్షుడు శేఖర్, బీజేపీ యూత్ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

రాహుల్ హామీలను నమ్మొద్దు

- కర్ణాటకలో చేతులెత్తేసిన కాంగ్రెస్
- కాళేశ్వరాన్ని చూస్తే తెలిసేది ప్రగతి
- రాహుల్‌పై మంత్రి గంగుల ఫైర్

కరీంనగర్‌లో మాట్లాడుతున్న మంత్రి గంగుల కమలాకర్

కరీంనగర్, అక్టోబర్ 20 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ ఇస్తున్న హామీలను నమ్మొద్దని బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ ప్రజలకు సూచించారు. ఐదు నెలల క్రితం కర్ణాటకలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. ఇచ్చిన ఐదు హామీలను అమలు చేయలేక చేతులెత్తేసిందని విమర్శించారు. శుక్రవారం ఆయన కరీంనగర్‌లో మీడియాతో మాట్లాడారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో జరిగిన పర్యటనలో రాహుల్ అసత్యపు ఆరోపణలు చేయడమేకాకుండా, అమలుకు నోచని హామీలు ఇస్తూ ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంపై పచ్చి రాహుల్ గాంధీ పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తాము అధికారంలోకి వస్తే కుల గణన చేస్తామని చెబుతున్న రాహుల్‌గాంధీ, రాష్ట్రాన్ని పాలించిన 50 ఏండ్లలో ఎందుకు చేయలేదో చెప్పాలని ప్రశ్నించారు. ప్రాజెక్టులకు భూములు గుంజుకున్నారే తప్ప నీళ్లు ఇవ్వడం లేదని రాహుల్ అంటున్నారని, ఆయన గురు, శుక్రవారాల్లో తిరిగింది అంతా కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నీళ్లొస్తున్న ప్రాంతమేనని చురకలంటించారు. ఒకసారి మంథని మీదుగా ప్రాజెక్టు వద్దకు వెళ్లి చూసి వస్తే.. ప్రాజెక్టు ఎంత గొప్పదో తెలిసేదని అన్నారు. ఆయన పర్యటించిన ప్రతి ప్రాంతంలో రైతులను అడిగితే కాళేశ్వరం నీళ్లు వచ్చాయా? రాలేదో? చెప్పేవారని అన్నారు. కాళేశ్వరం సాగునీటి రంగ చరిత్రలోనే అతి గొప్ప మానవ నిర్మిత ప్రాజెక్టు అని, దీన్ని ప్రపంచమే గుర్తించిందని పేర్కొన్నారు. ఇంత పెద్ద ప్రాజెక్టు రాహుల్ గాంధీకి కన్పించకపోవడం దారుణమన్నారు.

బీఆర్ఎస్ విజయం పక్కా

- వారసత్వ రాజకీయాలపై రాహుల్ వ్యాఖ్యలు హాస్యాస్పదం
- ఏపీ, తమిళనాడులో ఉన్న సీఎంలు వారసులు కాదా?
- అఖిలేశ్, స్టాలిన్ ఇండియా కూటమిలో భాగం కాదా?
- సీనియర్ జర్నలిస్ట్ రాజగోపాలన్

(స్పెషల్ టాస్క్ బ్యూరో)

హైదరాబాద్, అక్టోబర్ 20 (నమస్తే తెలంగాణ): తెలంగాణలో మళ్లీ బీఆర్ఎస్ పార్టీ విజయం సాధిస్తుందని, సీఎం కేసీఆర్ మరోసారి బంపర్ మెజార్టీతో హ్యాట్రిక్ సాధించబోతున్నారని ఢిల్లీకి చెందిన ప్రముఖ సీనియర్ జర్నలిస్టు ఆర్ రాజగోపాలన్ అభిప్రాయపడ్డారు. ప్రముఖ టీవీ చానెల్ టామ్స్‌నౌలో గురువారం రాత్రి సీనియర్ జర్నలిస్ట్ పద్మజ తెలంగాణ ఎన్నికలపై చర్చా గోష్ఠి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజగోపాలన్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ తిరిగి ఎందుకు విజయం సాధిస్తుందో విశ్లేషించారు. కాంగ్రెస్ నాయకుడు రాహుల్‌గాంధీ వారసత్వ రాజకీయాలపై మాట్లాడం హాస్యాస్పదంగా ఉన్నదని విమర్శించారు. తెలంగాణకు పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్, తమిళనాడులో సీఎంలుగా ఉన్న వారు వారసులు కాదా అని ప్రశ్నించారు. తమిళనాడులోని అధికార డీఎంకే పార్టీ కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమిలో భాగస్వామి కాదా? అని అడిగారు. తమిళనాడులో స్టాలిన్, ఉత్తరప్రదేశ్‌లో సమాజ్‌వాది పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ వారసత్వ రాజకీయాల నుంచి వచ్చిన వారు కాదా? రాహుల్‌గాంధీకి ఆ విషయం గుర్తుకు రాలేదా? అని నిలదీశారు. దక్షిణాదిలో అధికారంలోకి రావాలన్న బీజేపీ కలలు ఫలించబోవని స్పష్టం చేశారు. తెలంగాణలో అధికారంలో రావడం మాట అటుంచి ఆ పార్టీలోని అంతర్గత కుమ్ములాటలను తగ్గించుకోవటంపై శ్రద్ధ పెడితే బాగుంటుందని చురక అంటించారు. బండి సంజయ్‌ను బీజేపీ తెలంగాణ అధ్యక్షుడిగా తొలిగించి ఉండాల్సింది కాదని అభిప్రాయపడ్డారు. ఎన్నికల వేళ ఇంద్రసేనారెడ్డిని త్రిపుర గవర్నర్‌గా ఎందుకు నియమించాల్సి వచ్చిందో బీజేపీ సమాధానం చెప్పాలని అన్నారు. ఈసారి ఎన్నికలలో తెలంగాణలో బీఆర్ఎస్ విజయం తథ్యమని, మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ హ్యాట్రిక్ కొట్టబోతున్నారని రాజగోపాలన్ స్పష్టం చేశారు.

కాంగ్రెస్‌లో కొట్లాట

- పార్టీకి 'చింతలపల్లి' రాజీనామా
- కొల్లాపూర్‌లో జూపల్లికి షాక్
- రాహుల్‌గాంధీకి చెన్నూర్ సెగ
- గాంధీభవన్ ఎదుట మహిళల ధర్నా

శివకుమార్‌రెడ్డికి టికెట్ ఇవ్వొద్దంటూ గాంధీభవన్ ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న నారాయణపేట మహిళలు

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్: కాంగ్రెస్‌లో టికెట్ల పంచాయితీ సెగలు కొనసాగుతున్నాయి. మంచిర్యాల జిల్లా చెన్నూర్ కాంగ్రెస్ టికెట్ పంచాయతీ సెగలు ఏకంగా రాహుల్‌కే తాకాయి. తన పర్యటనలో భాగంగా వచ్చిన రాహుల్‌గాంధీ శుక్రవారం కరీంనగర్‌లోని ఓ హోటల్‌లో బస చేయగా, కాంగ్రెస్ చెన్నూర్ టికెట్ ఆశిస్తున్న మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, డాక్టర్ రాజారమేశ్, నూకల రమేశ్, దుర్గం నరేశ్ తదితరులు హోటల్ ఎదుట ఆందోళనకు దిగారు. కొల్లాపూర్ టికెట్ ఆశించి భంగపడ్డ పీసీసీ సభ్యుడు చింతలపల్లి జగదీశ్వర్‌రావు కాంగ్రెస్‌కు రాజీనామా చేశారు. ఆ వెంటనే ఆల్ ఇండియా ఫార్వర్డ్‌బ్లాక్ పార్టీలో చేరగా, వెంటనే బీఫాం అందజేశారు. జగదీశ్వర్‌రావును బుజ్జగించి తనకు సంపూర్ణంగా మద్దతిచ్చేలా చేస్తుందని ఆశించిన మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు ఈ పరిణామంతో షాక్‌కు గురయ్యారు.

గాంధీభవన్ ఎదుట మహిళల ధర్నా

లైంగిక వేధింపుల కేసు ఎదుర్కొంటున్న నారాయణపేట డీసీసీ మాజీ అధ్యక్షుడు కుంభం శివకుమార్‌రెడ్డిని కాంగ్రెస్ నుంచి సస్పెండ్ చేయాలంటూ శుక్రవారం గాంధీభవన్ ఎదుట మహిళలు ధర్నాకు దిగారు. ఆయనకు నారాయణపేట ఎమ్మెల్యే టికెట్ ఇస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఆయనకు టికెట్ ఇస్తున్నట్టు వస్తున్న వార్తలపై రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

కోరం కనకయ్యను తరిమి కొడతాం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు నియోజకవర్గంలో కాంగ్రెస్ టికెట్ల పంచాయితీ పతాకస్థాయికి చేరింది. ఒకసారి కాంగ్రెస్ పార్టీని మోసం చేసి వెళ్లిన కోరం కనకయ్యకు ఇల్లందు టికెట్ ఇస్తే సహించేది లేదని పీసీసీ కార్యదర్శి రాంరెడ్డి గోపాల్‌రెడ్డి హెచ్చరించారు. ఇల్లెందులో శుక్రవారం నిర్వహించిన దివంగత నేత రాంరెడ్డి వెంకటరెడ్డి అనుచరుల ఆత్మీయ సమ్మేళనంలో గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. కొందరు సొంత సర్వేలు చేయించుకుని తప్పుడు రిపోర్టులు ఇస్తున్నారని మండిపడ్డారు. ఈ సందర్భంగా కార్యకర్తలు 'కోరం కనకయ్య హఠావో.. కాంగ్రెస్ బచావో' అంటూ నినదించారు. ఆయనకు టికెట్ ఇస్తే గ్రామాల్లోకి రానీయకుండా తరిమి కొడతామని హెచ్చరించారు.

కారు కోసం ముక్తకంఠం

● ఎల్బీనగర్ అభ్యర్థి సుధీర్‌రెడ్డికి ఎరుకల మద్దతు

ఎల్బీనగర్, అక్టోబర్ 20: బీఆర్ఎస్ ఎల్బీనగర్ ఎమ్మెల్యే అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి వెంటే ఉంటామని ఎరుకల సంఘం నాయకులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. శుక్రవారం లింగోజిగూడ డివిజన్ అత్తాఫ్‌నగర్‌లో ఎరుకల సంఘం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించగా, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 100 మందికి పైగా యువకులు, నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఎరుకల కోసం ఎన్నో పథకాలను తెచ్చిన ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ మాత్రమేనని, అందుకే తాము మద్దతు తెలుపుతున్నట్టు నాయకులు తెలిపారు.

● స్పీకర్ పోచారం వెంటే గౌడ కులస్థులు

కోటగిరి అక్టోబర్ 20 : సీఎం కేసీఆర్, స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి సహకారంతోనే బాన్సువాడ నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చెందిందని.. ఈ ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ అభ్యర్థి పోచారం శ్రీనివాసరెడ్డికే తమ పూర్తి మద్దతు ఉంటుందని నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల గౌడ సంఘం నాయకులు స్పష్టం చేశారు. శుక్రవారం పోతంగల్, కోటగిరి మండలాల గౌడ కులస్థులు బాన్సువాడలో స్పీకర్‌ను కలిసి ఎన్నికల్లో పూర్తి మద్దతు అందిస్తామని తీర్మాన కాపీని అందజేశారు.

● మంత్రి వేములకు జైకొట్టిన కుమ్మరి సంఘం

మోర్తాడ్, అక్టోబర్ 20 : నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డికి ఈ ఎన్నికల్లో మద్దతు ఇస్తామని మోర్తాడ్ శాలివాహన కుమ్మరి సంఘానికి చెందిన 30 కుటుంబాల వారు ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ తీర్మాన పత్రాన్ని ఎంపీపీ శివలింగు శ్రీనివాస్, సర్పంచ్ బోగ ధరణిలకు శుక్రవారం అందజేశారు.

డీఎస్సీ-23పై హైకోర్టు మధ్యంతర ఆదేశాలు

హైదరాబాద్, అక్టోబర్ 20 (నమస్తే తెలంగాణ): ఉపాధ్యాయ పోస్టుల నియామకాల్లో మహిళలకు సమాంతర రిజర్వేషన్లు అమలు చేయాలని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీచేసింది. ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి సెప్టెంబర్ 6న జారీచేసిన డీఎస్సీ నోటిఫికేషన్‌లో మహిళలకు వర్టికల్ విధానంలో రిజర్వేషన్లు అమలుచేయాలన్న విద్యాశాఖ నిర్ణయాన్ని సవాలుచేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. బీ శ్రీనివాసులు సహా 23 మంది హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ మాధవీదేవి ఇటీవల విచారణ చేపట్టి శుక్రవారం మధ్యంతర ఆదేశాలిచ్చారు. రాజేశ్‌కుమార్ దారియా వర్సెస్ రాజస్థాన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కేసులో మహిళా రిజర్వేషన్ల అమలులో సమాంతర రిజర్వేషన్లు అమలు చేయాలని సుప్రీంకోర్టు తీర్పు చెప్పిందని తెలిపారు. రాష్ట్రంలో గ్రూప్-1 పోస్టుల భర్తీ ప్రక్రియలో మహిళలకు సమాంతర రిజర్వేషన్లను అమలు చేయాలని ఇదే హైకోర్టు తీర్పు చెప్పిందని న్యాయమూర్తి గుర్తుచేశారు. ఆ ఉత్తర్వుల ప్రకారం డీఎస్సీ-23 నోటిఫికేషన్‌లో కూడా అదే విధానాన్ని అమలు చేయాలని ఆదేశించారు. వాదనల తర్వాత హైకోర్టు, కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. విచారణను 15కు వాయిదా వేసింది.

షెడ్యూల్డ్ ప్రాంతాల్లో 'గృహలక్ష్మి'పై స్టే

హైదరాబాద్, అక్టోబర్ 20 (నమస్తే తెలంగాణ): షెడ్యూల్డ్ ప్రాంతాల్లో 'గృహలక్ష్మి' పథకం అమలును నిలిపివేస్తూ హైకోర్టు మధ్యంతర ఆదేశాలు జారీ చేసింది. లబ్ధిదారుల గుర్తింపు సహా మొత్తం ప్రక్రియను నిలిపివేయాలని అధికారులను ఆదేశించింది. గిరిజనుల హక్కుల పరిరక్షణకు చర్యలు చేపట్టకుండా ఏజెన్సీ ప్రాంతాల్లో గృహలక్ష్మి పథకాన్ని అమలు చేస్తున్నారని, తద్వారా నిబంధనలకు విరుద్ధంగా గిరిజనేతరుల ఇండ్ల నిర్మాణానికి ఆర్థిక సాయం అందిస్తున్నారని ఆదివాసీ సేన దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సీవీ భాస్కర్‌రెడ్డి శుక్రవారం విచారణ జరిపారు. 'గృహలక్ష్మి' లబ్ధిదారులను గ్రామసభ ద్వారా ఎంపిక చేయాలన్న నిబంధనను అధికారులు అమలు చేయడం లేదని, దీని వల్ల గిరిజనుల హక్కులకు విఘాతం కలుగుతుందని పిటిషనర్లు పేర్కొంటూ.. సంబంధిత జీవో 25ను కొట్టివేయాలని కోరారు. దీంతో పిటిషనర్లు లేవనెత్తిన అంశాలపై కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితోపాటు గిరిజన సంక్షేమ, ఆర్‌అండ్‌బీ శాఖల కార్యదర్శులకు, గృహనిర్మాణ మండలి ఎండీకి, పలు జిల్లాల కలెక్టర్లకు నోటీసులు జారీచేసిన న్యాయమూర్తి.. విచారణను 16కు వాయిదా వేశారు.

తెలంగాణ ప్రభుత్వము
ఫారం-6 (ప్రాథమిక ప్రకటన)
(చట్టం-30/2013లోని సెక్షన్ 11(1) మరియు సబ్ రూల్-1 రూల్ 19 ప్రకారం)
రెవిన్యూ శాఖ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
ప్రత్యేక ఉప కలెక్టర్, (భూ.సే) ఎస్.ఆర్.ఎల్.ఐ.పి ఆర్.సి.నెం: బి/27/2016 తేది: 16-10-2023
జిల్లా కలెక్టర్, భద్రాద్రి కొత్తగూడెం గారి ఉత్తర్వులు: జి/14/2016 తేది: 16-10-2023
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రాజ పత్రము నెం. బి3/74/2023 తేది: 17-10-2023

ఈ దిగువ నిర్దిష్ట పరచిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా **అశ్వాపురం** మండలం, **అశ్వాపురం** గ్రామంలో ఉన్న భూమి విస్తీర్ణం ఎ. 4.37 గుంటలు ప్రజా ప్రయోజనం నిమిత్తం అనగా సీతారామా ఎత్తిపోతల ప్రాజెక్ట్ క్రింద **అప్రోచ్ కెనాల్ నిర్మాణం నిమిత్తం అశ్వాపురం గ్రామము** ఈ దిగువ చూపిన భూమి అవసరమై ఉన్నదని భావించినందున భూసేకరణ, పునరావాస పునః నిర్మాణం కల్పనకు పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కుచట్టం 30/2013లోని సెక్షన్ 11(1) అనుసరించి ప్రకటన జారీచేయనైనది. భూ సేకరణ వల్ల భూ నిర్వాసితులయ్యే కుటుంబాలు ఏమియు లేవు. నిర్వాసిత కుటుంబాల పునరావాస, పునఃనిర్మాణం అంశాలకు అదనపు కలెక్టర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వారు ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటర్ అధికారిగా నియమించబడినారు. కావున ఈ ప్రాజెక్టు క్రింద భద్రాద్రి కొత్తగూడెం జిల్లా **అశ్వాపురం** మండలం, **అశ్వాపురం** గ్రామంలోని విస్తీర్ణం ఎ. 4.37 గుంటలు గల భూమి ఈ క్రింద చూపిన విధముగా భూ సేకరణ నిమిత్తం ప్రాథమిక ప్రకటన జారీచేయనైనది.

షెడ్యూల్డ్
గ్రామము: అశ్వాపురం మండలము: అశ్వాపురం జిల్లా: భద్రాద్రి కొత్తగూడెం

క్ర.సం.	సర్వే నం (సబ్ డివిజన్ ప్రకారం)	సర్వే నం (పహణీప్రకారం)	భూమి యొక్క రకం	భూమి యొక్క మొత్తం విస్తీర్ణం (మెట్ట/తరి)	ఎంబాయిమెంట్ సర్వే విస్తీర్ణం	ఆసక్తి గల వ్యక్తి పేర్లు మరియు చిరునామా: పట్టాదారు పేరు	అనుభవదారు పేరు	కట్టడాల సంఖ్య
1	2	3	4	5	6	7	8	9
1	412/2	412/UU	పట్టా	మెట్ట	0.20	చెన్నం వెంకట నర్సయ్య	చెన్నం వెంకట నర్సయ్య	లేవు
2	469/2	469/A	పట్టా	మెట్ట	0.11	చెన్నం వెంకట నారాయణ & 1 ఇతరులు	చెన్నం వెంకట నారాయణ & 1 ఇతరులు	లేవు
3	518/2	518/AA	పట్టా	మెట్ట	0.20	చెన్నం వెంకట నర్సయ్య & 3 ఇతరులు	చెన్నం సత్యనారాయణ	లేవు
4	518/2	518	పట్టా	మెట్ట	3.26	చెన్నం వెంకట నర్సయ్య & 3 ఇతరులు	చెన్నం వెంకట నర్సయ్య & 3 ఇతరులు	లేవు
			మొత్తం విస్తీర్ణం		4.37			

ఇట్టి నోటిఫికేషన్ భూసేకరణ భూనిర్వాసితుల పునరావాసం మరియు పునఃనిర్మాణం చట్టం, 2013 (నెం. 30/2013 సెక్షన్ (11) 1 ప్రకారం సంబంధిత భూయజమానులకు సరియైన భూనష్టపరిహారం చెల్లించుటకుగాను నోటిఫికేషన్ జారీచేయనైనది. భూమియొక్క ప్లాను మరియు వివరములు జిల్లా కలెక్టర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మరియు భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ (భూ. సే) సీతా రామ ఎత్తి పోతల ప్రాజెక్ట్, పాల్వంచ గారి కార్యాలయంలో ఉంచనైనది సంబంధిత వ్యక్తులు ఏదైన పని దినములలో కార్యాలయ వేళలలో తనిఖీ చేసుకోవచ్చును.
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం/జిల్లా కలెక్టర్, భద్రాద్రి కొత్తగూడెం గారు, ప్రత్యేక ఉప కలెక్టర్ (భూ. సే) సీతారామా ఎత్తి పోతల ప్రాజెక్ట్, పాల్వంచ గారిని మరియు వారి సిబ్బందినిఇట్టి భూసేకరణకు సంబంధించి సెక్షన్ 12 ప్రకారం పై తెలిపిన భూములలో ఏదైనా ప్రదేశములో ప్రవేశించి సర్వే భూమి కొలతలు తీసుకొనుటకు మరియు ఇత్యాది పనులు చేపట్టడానికి అనుమతించనైనది.
సెక్షన్ 11(4) ప్రకారం భూసేకరణకు ప్రతిపాదించబడిన భూమి విషయంలో జిల్లా కలెక్టర్, భద్రాద్రి కొత్తగూడెం గారి అనుమతి లేకుండా ప్రాథమిక ప్రకటన జారీచేసిన తేదీ నుండి ఆప్రకటనలో ఉదహరించబడిన భూములకు సంబంధించి ఎటువంటి కొనుగోలు, అమ్మకం, తనఖా మొదలగు చర్యలు చేపట్టరాదు.
భూసేకరణ విషయంలో సంబందించిన భూయజమానులు ఏదైనా అభ్యంతరములున్న యెడల చట్టంలోని 15వ విభాగం ప్రకారం జిల్లా కలెక్టరు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /భూసేకరణఅధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్, సీతా రామ ఎత్తి పోతల ప్రాజెక్ట్, పాల్వంచ వారికి ఇట్టి ప్రకటన జారీచేసిన (60) దినములలోపల ఏమైనా అభ్యంతరములున్న యెడల తమ అభ్యంతరములులిఖిత పూర్వకంగా తెలియచేయవలసి ఉన్నది.

సం/- జే. కాశయ్య, ప్రత్యేక ఉప కలెక్టర్ (భూసే) సీతా రామా ఎత్తిపోతల ప్రాజెక్ట్, పాల్వంచ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
సం/- పి. రాంబాబు, అదనపు కలెక్టర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
సం/-ప్రియాంక అలా, కలెక్టర్&జిల్లా మెజిస్ట్రేట్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

DIPR R.O. No. 725/LA-PP/ADVT/PUB/2023-24

తెలంగాణ ప్రభుత్వం
రెవెన్యూ డిపార్ట్‌మెంట్, కలెక్టర్ కార్యాలయం, నిజామాబాద్.
Notice No. H5/1159/2023, సంక్షిప్త టెండరు ప్రకటన తేది: 19-10-2023
TSLA, 2023కు జనరల్ ఎలక్షన్స్ వినియోగం కొరకు ఎలక్షన్స్ మెటీరియల్ సరఫరా కొరకు అధీకృత వ్యాపారస్తులు/పంపిణీదారుల నుండి సీల్డ్ కొటేషన్లు కోరబడుతున్నవి. వివరాలు వెబ్‌సైట్ అనగా Nizamabad.telangana.gov.inలో లభిస్తాయి మరియు కలెక్టరేట్, నిజామాబాద్ నుండి కూడా పొందవచ్చును మరియు సీల్డ్ కొటేషన్ 28-10-2023న సా॥ 5.00 గం.లోగా దిగువ సంతకందారుకు చేరాలి. టెండర్లు అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ), నిజామాబాద్ ఛాంబర్‌లో 30-10-2023న మ॥ 3.00 గంటలకు తెరువబడతాయి. దిగువ సంతకందారు నిర్ణయం తుదిగా ఉంటుంది.
సం/- చైర్మన్, జిల్లా కొనుగోలు కమిటీ & అడిషనల్ కలెక్టర్ (Rev), నిజామాబాద్.
DIPR RO.No. 8159-PP/CL/ADVT/1/2023-24, Dt: 20-10-2023

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర నీటి సరఫరా & మురుగునీటి పారుదల మండలి
O/o. చీఫ్ జనరల్ మేనేజర్ (Engg), O&M సర్కిల్-IV, S.R. నగర్, హైదరాబాద్-38, T.S.
ఇ-టెండరు ప్రకటన
ఇ-టెండరు ప్రకటన నెం. & తేది: No.692/CGM(E)/O&MC.IV/Medicaim/2023-2024, Date: 20.10.2023
పని పేరు: [illegible]
(1) టెండర్లలో పాల్గొనుటకు చివరి తేదీ: 21-10-2023న సా॥ 4.00 గం. వరకు పొడిగించడమైనది. (2) సంబంధిత చీఫ్ జనరల్ మేనేజర్ (Engg) వారు మరియు రిజర్వుగా: చీఫ్ జనరల్ మేనేజర్ (Engg), O&M సర్కిల్-IV, HMWSSB, S.R. నగర్, హైదరాబాద్-38. (3) టెండర్లు సమర్పించు 'ZIP' ఫార్మాట్‌లో అప్‌లోడ్ చేయవలసినదిగా కాంట్రాక్టర్లు/సంస్థలు కోరబడుతున్నారు. (4) మరిన్ని వివరాలకు https://www.tender.telangana.gov.inలో చూడవచ్చును.
సం/- చీఫ్ జనరల్ మేనేజర్ (Engg), O&M సర్కిల్-IV, S.R. నగర్, హైదరాబాద్-38, T.S.

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర నీటి సరఫరా & మురుగునీటి పారుదల మండలి
చీ